RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 61 పేజీలు : 6 బుధవారం 04 సెప్టెంబర్ 2024

Digital Edition

## వరద బాధితుల సహాయార్థం రూ.130 కోట్ల విరాళం

**మానవత్వం చాటుకున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు సహాయనిధిలో జమచేసిన పత్రాలు ముఖ్యమంత్రికి అందజేత**

**మన సాక్షి గొంతుక డెస్క్**



భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం రూ.130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఈరోజు మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఈ మేరకు సతకాలతో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులందరినీ అభినందించారు. “వరద బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు మూలవేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ఒక ప్రతీక. మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను. త్వరలోనే మీ ఉద్యోగ జేఏసీలతోసచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమవుతాను” అని సీఎం తెలిపారు. తెలంగాణ ప్రజలు విపత్తులో ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి రూ.130 కోట్లు విరాళం ఇవ్వడం గొప్ప విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఉద్యోగులు అందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం

**ఒకే ఎఫ్ఐఆర్ అందరికీ సర్టిఫికెట్లు**

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఖమ్మం జిల్లా ఆకేరు వాగు వరద ఉధృతి కారణంగా ఇళ్లల్లో నీరు చేరి పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు, ఇతర సర్టిఫికేట్స్ తడిచిపోయిన, పాడైన పోయిన వాటి విషయంలో ఒకే ఎఫ్ఐఆర్ దాఖలు చేసి అందరికీ కొత్త కార్డులు, సర్టిఫికేట్స్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు అధికారులను అదేశించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి గారు ఆకేరు వాగు వరద ఉధృతికి దెబ్బతిన్న ప్రాంతాలను, అక్కడి తండాలను పరిశీలించారు. సీతారాంపురం తండాలో బాధిత కుటుంబాలతో మాట్లాడి అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి భరోసానిచ్చారు.ఆకేరు వాగు పొంగిన ప్రతిసారీ సీతారాం తండాతో పాటు పక్కనే ఉన్న మరో రెండు తండాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ మూడు తండాలను కలిపి ఒకే పెద్ద గ్రామంగా మార్చేందుకు అందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆకేరు ప్రవాహం, నీటి నియంత్రణపై శాస్త్రీయంగా అంచనాలు వేసి కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు వాగు ఉధృతిలో కొట్టుకుపోయి యువ శాస్త్రవేత్త అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ మరణం చాలా బాధాకరమని అన్నారు. ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ఆ కుటుంబానికి ఇల్లు లేదంటూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు.

## వరదలతో పేదల బాధలు వర్ణణాతీతం

**అధికారులంతా మానవతా దృక్పథంతో పనిచేయాలి**



**మన సాక్షి గొంతుక డెస్క్**

వరద బాధితుల సమస్యలనుపరిష్కరించేందుకు అన్ని చర్యలూ చేపట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. కొన్ని చోట్ల ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడ కలెక్టరేట్ వద్ద మీడియాతో సీఎం మాట్లాడారు. నగరంలో డివిజన్కు ఒక సీనియర్ ఐఏఎస్ను నియమించామని చెప్పారు. 32 మంది ఐఏఎస్ అధికారులు సహాయక చర్యల్లో ఉన్నారన్నారు. పది జిల్లాల నుంచి ఆహారం సమకూర్చామని.. బాధితులకు మూడు పూటలా అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. చిట్టచివరి బాధితుడికి కూడా సాయం అందాలని స్పష్టం చేశారు.వరదలతో పేదల బాధలు వర్ణణాతీతం. కొన్ని ఇళ్లల్లోకి పాములు, తేళ్లు వచ్చాయి. దీంతో వారందరికీ బాధ, భయం ఉంటుంది. అధికారులంతా మానవతా దృక్పథంతో పనిచేయాలి. అందుతున్న సహాయంపై ఐవీఆర్ఎస్ నిర్వహిస్తున్నాం.వరదలతో పేదల బాధలు వర్ణణాతీతం. కొన్ని ఇళ్లల్లోకి పాములు, తేళ్లు వచ్చాయి. దీంతో వారందరికీ బాధ, భయం ఉంటుంది. అధికారులంతా మానవతా దృక్పథంతో పనిచేయాలి. అందుతున్న సహాయంపై ఐవీఆర్ఎస్ నిర్వహిస్తున్నాం. కొన్ని ప్రాంతాలకు ఇంకా ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఆహారం అందని బాధితుల నంబర్లు అధికారులకు పంపిస్తున్నాం. ఇబ్బందులపై ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలి. నేను కూడా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నా. అధికారులకు రెండు రోజులుగా చెప్పాం.. ఇప్పుడు సరిగా పనిచేయలేదని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు

## ప్రజలకు సహాయం అందడం లేదు

**మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి**

**మన సాక్షి గొంతుక డెస్క్**



రాష్ట్రంలో వరదల నేపథ్యంలో వైఎస్సార్సీపీభారీ విరాళం ప్రకటించింది. వరద బాధితుల సహాయార్థం పార్టీ తరఫున కోటి రూపాయల విరాళం ఇవ్వాలని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం జరిగిన పార్టీ సమావేశంలో ఈ ప్రకటన చేశారు.కృష్ణా నదికి భారీ వరదలతో విజయవాడలో తలెత్తిన పరిస్థితిని స్వయంగా వైఎస్ జగన్ సమీక్షించిన సంగతి తెలిసిందే. బాధితులతో మాట్లాడిన ఆయన.. వాళ్లకు అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ఈ క్రమంలో ఇవాళ అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్యనేతలతో సమావేశమైన ఆయన విరాళ ప్రకటన చేశారు.”వరద ముంచెత్తిన ప్రాంతాల్లో ప్రభుత్వం ఎలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం లేదు. లక్షలాది మంది కనీసం ఆహారం మంచినీరు కూడా దొరక్క నానా ఇబ్బందిపడుతున్నారు.కృష్ణా నదికి భారీ వరదలతో విజయవాడలో తలెత్తిన పరిస్థితిని నిన్న స్వయంగా వైఎస్ జగన్ సమీక్షించిన సంగతి తెలిసిందే. బాధితులతో మాట్లాడిన ఆయన.. వాళ్లకు అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ఈ క్రమంలో ఇవాళ అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్యనేతలతో సమావేశమైన ఆయన విరాళ ప్రకటన చేశారు.”వరద ముంచెత్తిన ప్రాంతాల్లో ప్రభుత్వం ఎలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం లేదు. లక్షలాది మంది కనీసం ఆహారం, మంచినీరు కూడా దొరక్క నానా ఇబ్బంది పడుతున్నారు” అని సమావేశంలో పలువురు నాయకులు జగన్కు తెలిపారు. కేవలం ప్రచార ఆర్భాటం తప్ప, వాస్తవంగా ఎలాంటి చర్యలు అక్కడ లేవన్నారు. వరద ప్రాంతాల్లో షో చేస్తూ, ఫోటోలకు ఫోజులు ఇస్తూ.. సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారని, అధికార యంత్రాంగమంతా ఆయనతో ఉంటూ, ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని చెప్పారు. ఫలితంగా.. వరద బాధితులు అనారోగ్యం పాలవుతున్నా.. వారికి మందులు కూడా లభించడం లేదన్నారు.తన పర్యటనలో వరద బాధితుల పడుతున్న కష్టాలను స్వయంగా చూశానన్న జగన్.. వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని తెలిపారు. కూటమి ప్రభుత్వ ఘోర తప్పిదం వల్లనే వరదలు ముంచెత్తాయని.. అయినా నింద వైఎస్సార్సీపీపై మోపే ప్రయత్నం చేస్తున్నారని నేతలతో ఆయన అన్నారు. వరద బాధితుల కోసం పార్టీ తరఫున కోటి రూపాయల సాయం ప్రకటిస్తున్నామని.. అది ఏ రూపంలో, ఎలా ఇవ్వాలనేది చర్చించి నిర్ణయం తీసుకుందామని నేతలతో జగన్ చెప్పారు.

## బాలకృష్ణ ,ఎన్టీఆర్ రెండు కోట్లు విరాళం

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా ఇరు రాష్ట్రాల ప్రజలు అల్లాడిపోయారు. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకునేందుకు చిత్ర పరిశ్రమ ముందుకు వస్తోంది. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు విరాళాలను ప్రకటించారు.తాజాగా నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ తమ వంతుగా భారీ విరాళాన్ని ప్రకటించారు. ఇద్దరు ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్కు రూ.50 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. రెండు రాష్ట్రాలకు కలిపి ఒక్కరు కోటి రూపాయలు(ఒక రాష్ట్రానికి 50 లక్షల చొప్పున) చొప్పున రెండు కోట్లు రూపాయలు విరాళం ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాము అని తెలిపారు.ఇక ఇప్పటికే, సిద్ధు జొన్నలగడ్డ రూ.15 లక్షల చొప్పున మరో హీరో విష్వక్సేన్ రూ.5 లక్షల, కల్కి మూవీ టీం రూ.25 లక్షల చొప్పున విరాళం ప్రకటించారు.

## తెలంగాణలో విద్యా కమిషన్ ఏర్పాటు

**మనసాక్షి గొంతుక డెస్క్**




తెలంగాణలో విద్యా కమిషన్ ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రి ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీకి కమిషన్ ఏర్పాటు చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఛైర్మన్, ముగ్గురు సభ్యులతో విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. కమిషన్ ఛైర్మన్, సభ్యులను త్వరలో నియమించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నట్టు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇటీవల స్పష్టం చేశారు. ఇందులో భాగంగా విద్యాకమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



సెప్టెంబర్ 3 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల పరిధిలో నివసిస్తున్న

నాయి బ్రాహ్మణులన సంక్షేమానికి 500 కోట్లు కేటాయించాలి నాయి బ్రాహ్మణులు కరోనా వచ్చినప్పటినుండి ఇప్పటివరకు వృత్తి నడవక నానా ఇబ్బందులు పడి మా వృత్తిలోని కి కార్పొరేట్ సెలూన్లు రాకుండా అడ్డుకట్ట వేయాలని నాయి బ్రాహ్మణ సంఘం ఆత్మకూర్ మండల అధ్యక్షుడు బొల్లెపల్లి శ్రీహరి అన్నాడు,మాకు జీవో ఇవ్వాలని మా సంక్షేమానికి మా అభివృద్ధికి రుణాలు ఇవ్వాలని, ఉచిత విద్యుత్తు బకాయిలను వెంటనే చెల్లించాలి,భారీగా నష్టపోతున్న నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి,ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించి డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి,ప్రభుత్వం మాకు 500 కోట్లు కేటాయించి వృత్తి శిక్షణ ఇవ్వాలి,మహిళలకు బ్యూటీ పార్లర్ శిక్షణ ఇవ్వాలి,గత ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల బిసి బందు వృత్తిదారులందరి కీ ఇవ్వలేదు, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి బీసీ బందు ఇవ్వాలి,50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలి, ప్రభుత్వం హాస్టల్ హాస్పటల్ పోలీస్ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయాలి, కళ్యాణ కట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం పరిమినెంట్ చేయాలి,తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఆర్టీసీ బస్టాండ్ లో కాంప్లెక్స్ లో బార్బర్ షాపు నెలకొల్పాలి గ్రామీణ ప్రాంతాల్లో క్షవర వృత్తిదారులకు ప్రతి ఒక్కరికి ఐడెంటి కార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం,ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం,మండల ప్రధాన కార్యదర్శి బండి నరేష్,కోశాధికారి రాచమల్ల కృష్ణ,టౌన్ అధ్యక్షుడు రాచమల్ల బలరాం,ఏపూరి బుగ్గ రాములు,మునుగోటి అంజయ్య, రాచమల్ల రవి,రాచమల్ల నరసింహ, శ్రీను,నారాయణ,బండి జమ్మయ్య, జంపాల కృష్ణస్వామి,జంపాల బుచ్చయ్య,రాచమల్ల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# టీ రేపాక బిక్కేరు చెక్ డ్యాం కు గండి

## అదుకోవాలంటూ రైతుల ఆవేదన



సెప్టెంబర్ 3 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(ఎం)మండలం పరిధిలోని తుర్కల రేపాక(టీ.రేపాక) గ్రామ పరిధిలోని బిక్కేరు వాగులో చెక్ డ్యాంకు గండి పడడంతో అక్కడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,చెక్ డ్యాంకు గండి పడడంతో వాగులోని నీళ్ళు భారీగా కిందకి వెళ్ళి పోవడంతో పంటకు నీళ్ళు అందక పోవడంతో భవిష్యత్తు పంటకు నీళ్ళు ఏలా అనే ఆందోళన చెందుతున్నారు,ఇప్పటికైన అధికారులు అలోచన చేసి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో యాస అంజి రెడ్డి,ఏనుత్తుల రాములు,చింతల కృష్ణ,నాగసరం మచ్చగిరి,తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



## మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల లోని,సిపిఎం మండల నాయకుడు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎల్లయ్య , అనారోగ్యానికి గురి కావడంతో, స్వగ్రామం పోచన్నపేటలోని తన నివాసంలో ఎల్లయ్యను పరామర్శిస్తున్న బచ్చన్నపేట మండల మల్లు స్వరాజ్యం కాలనీ వాసులు, బుచ్చవ్వ, సులోచన, వెంకటవ్వ, మమత, నాగేష్, శ్రీనివాస్, కవిత , తిరుపతక్క, పుష్ప లు పరమశించి త్వరగా కోలుకోవాలని అన్నారు.

# పిల్లలకు భవిష్యత్తు అంగన్వాడీ తోనే సాధ్యం



## మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం లో గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో, అంగన్వాడీ కేంద్రంలో,పోషణ్ మాలో భాగంగా అంగన్ వాడి కేంద్రంలోని స్కూల్ పిల్లల తల్లి దండ్రుల చేత కథను చదివించి ఆ ఫ్లాష్ కార్డ్స్ చే కథలను పిల్లలకి మరియు వారి తల్లిదండ్రులకి అవగాహణ కల్పించారు అంగన్ వాడి సెంటర్స్లో కూడా పూర్వ ప్రాథమిక విద్యను ప్రయివేట్ స్కూల్ కి దీటుగా చెప్పడానికి కావలసిన మెటీరియల్స్, ఆక్టివిటి బుక్స్ మనకు ప్రభుత్వం అందిస్తుంది కావున ప్రతీ ఒక్కరు ఏ డబ్ల్యు సి.కి పంపించినట్టైతే వారికి మంచి విద్యాబోధన అందిస్తారని మన ఐసీడీఎస్ సూపర్వైజర్,మనోహార అవగాహణ కల్పించారు,ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రెటరీ కవిత, ఏ డబ్ల్యూ టి. భాగ్య,లక్ష్మి, అంగన్వాడి ఆయాలు అంబవ, యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధికి కృషి చేస్తా

## -చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి



మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 03. (చెన్నూర్)



ప్రతీ గ్రామంలోని సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వెంకంపేట గ్రామంలో చెన్నూరు మండల యూత్ ప్రెసిడెంట్ జాడి రాజేందర్ తో కలిసి ద్విచక్ర వాహనంపై పర్యటించి ప్రజలతో మాట్లాడి గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు తాగునీటికి ఇబ్బంది ఉంది. స్కూల్లో ఒక బోరు వేయించమని అడిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పల్లె ప్రాంతాలలో ముఖ్యంగా రోడ్డు, త్రాగునీటి సమస్యలు ఎక్కువ ఉన్నాయని, అధికారులతో సర్వే నిర్వహించి సత్వరమే సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయిత హెమవంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బొందయ్య, కేశవ్ రెడ్డి, కిరణ్, రాజు, మోతె బాపు, శ్రీను, బాలయ్య, సంపత్, సర్వేశ్వర్ రెడ్డి, పున్నం రెడ్డి, రాజబాపు దుర్గం, అనిల్, బాపు, ప్రశాంత్, రాజేష్, శ్రవణ్, సోదరి రాజబాపు, ప్రేమ్ చంద్, సురేష్,పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట లో ఘనంగా శ్రీ కృష్ణ పల్లకి ఊరేగింపు



## మనసాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో హిందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా, కన్నుల పండుగగా జగత్ గురువు శ్రీ కృష్ణ భగవానుని ప్రతిమ ఊరూరేగింపు జరిగింది.ఈ సందర్భంగా జనగామ కమిటీ అధ్యక్షులు శ్రీనాథ్ శ్రేష్టి మాట్లాడుతూ ఈ ప్రపంచమంతయు ఏ శక్తి ఆధారంతో నిలిచి ఉన్నదో, ఆకాశములో సూర్యచంద్ర నక్షత్ర, గోళములు ఏ శక్తి ఆధారంతో తమ గమ్యములు తప్పక తేలియాడుచున్నవో, అణువణువునా ఏ శక్తి దైవముగా నిలచి అధిపతిగా ఉన్నదో. సకల దేవతలు ఏ శక్తిని దేవుడని పూజిస్తున్నారో, భూమి మీద గల అన్ని మతములకు ఏ శక్తి దేవునిగా ఉన్నదో. ఆశక్తియే ఒక మానవునిగా వచ్చిన జన్మ శ్రీకృష్ణునిది. శ్రీకృష్ణ చే చెప్పబడిన భగవద్గీత సారాంశమైన బ్రహ్మ, కర్మ, భక్తి యోగ సమాచారం తెలుసుకొని నిజమైన ధర్మమార్గమును ఆచరించాలని ఆశిస్తున్నాము అని తెలిపారు . ఈ కార్యక్రమంలో జనగాం, భువనగిరి, చేర్యాల కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు లారీ ఢీ కొన్న ఘటనలో ముగ్గురి మృతి



## బాధితులకు న్యాయం చేయాలని బంధువులు,ప్రజా సంఘాల రాస్తారోకో కలెక్టర్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమణ



మన సాక్షి గొంతుక న్యూస్/పాలకుర్తి/మహబూబాబాద్:

పాలకుర్తి సమీపంలో వావిలాల క్రాసింగ్ వద్ద మంగళవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఆర్టీసీ బస్సు ను లారీ ఢీ కొన్న ఘటనలో నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు.ఘోర రోడ్డు ప్రమాదంలో మహమ్మద్ నసీమా(50) తో పాలకుర్తి గ్రామం జాటోతు హేమాని(54),జాటోతు బుజ్జి(51)వీరు ఇద్దరు భార్యాభర్తలు చనిపోయారు.వీరి స్వగ్రామం తొర్రూర్ మండలంలో టీక్యా తండా.కాగా రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వం చనిపోయిన వారికి 25 లక్షలు ఎక్స్రేషియా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పలు సంఘాల నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ జనగామ ఏరియా హాస్పిటల్ ఎదురుగా రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.సుమారు కిలోమీటర్ పొడవున వాహనాలు నిరువగా ఒకపక్క వానను కూడా లెక్కచేయకుండా ధర్నా నిర్వహిస్తున్న క్రమంలో స్థానిక ఎస్సై శ్వేత వారికి సముదాయించే ప్రయత్నం చేసిన వారు వినకపోవడంతో కొద్దిసేపు పోలీసుల బాధితుల మధ్య వాగ్వాదం జరిగింది కలెక్టర్ రావాలని వారు డిమాండ్ చేయడంతో ఎస్సై శ్వేత కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన అనంతరం జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా అక్కడికి చేరుకొని వారి డిమాండ్లను ప్రభుత్వం వివరించి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.అనంతరం సామాజిక సేవకులు మహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని వారికి న్యాయం చేయాలని లేనియెడల ఇట్టి విషయంపై మరల ఉద్యమిస్తామని వారు తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్లలో మరియు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి



## మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 03. (చెన్నూర్)

సంక్షేమ హాస్టల్ లో మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి ఆర్ఎస్ఎఫ్ విద్యార్థి సమైక్య జిల్లా ఇన్చార్జ్ మురుకుంట్ల మధుకర్అన్నారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో మరియు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఈ వర్షాకాలం కారణంగా పాఠశాలల్లో భవనాలు సరిగ్గా లేక గదుల్లో నీరు చేరి విద్యార్థులకు పడుకోవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు దూర ప్రాంతాల నుండి రాకపోకలు కొనసాగిస్తూ సమయానికి పాఠశాలకు రాకుండా విద్యార్థులకు చదువు నష్టం జరుగుతుందన్నారు. సాధారణంగా ప్రభుత్వ పాఠశాలలో పేద మధ్య బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు.దీనిని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలల మరియు సంక్షేమ హాస్టల్ పైన స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు శ్రావణ్ మరియు సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల విశిష్టతను తెలిపేందుకు

# డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

రిజర్వ్ బ్యాంక్ ఏర్పడి 90 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ తరుణంలో జాతీయ స్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలోని డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ క్విజ్ కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఆర్బీఐ నిర్వహిస్తున్న క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా 10 లక్షల రూపాయలు,ద్వితీయ బహుమతిగా 8లక్షలు, %శ్రీ%తృతీయ బహుమతిగా 6 లక్షలు అందించనున్నట్లు తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు సెప్టెంబర్ 17వ తేదీ లోపు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఆర్బీఐ90క్విజ్.ఇన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,సెప్టెంబర్ 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు పోటీపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇతర వివరాలను సంబంధిత కళాశాలల నిర్వాహకులకు అందజేస్తామని అందుకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు.

# బాణాపురంలో సీసీ రోడ్డు డ్రైనేజీని ఏర్పాటు చేయాలి

**వార్డులలో మొలిసిన పిచ్చి మొక్కలను తొలగించాలి**

**కంపు కొడుతున్న ఐదవ వార్డు బాణాపురంను పట్టించుకోని పాలకులు**

**సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ల కళ్యాణి,పల్లెర్ల లలిత**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ 5 వ వార్డు బాణాపురంలో మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వార్డు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కమిటీ సభ్యులు పందిల్ల కళ్యాణి,పల్లెర్ల లలిత మాట్లాడుతూ జనగామ పట్టణంలో స్లమ్ ఏరియాగా జనగా పట్టణానికి దూరంగా ఉన్నటువంటి బాణాపురంలో వార్డు లో ఉన్నటువంటి సమస్యలను అధికారులు కానీ కౌన్సిలర్ గాని చైర్మన్ గాని పాలకులు గాని వార్డు అభివృద్ధిని పట్టించుకోకుండా వార్డులలో ఎక్కడ చెత్త అక్కడనే ఉండడంవల్ల కాలనీ లో మురికి నీరు రోడ్డు గుంతలుగా మారిపోయిన పిచ్చి మొక్కలు మొలసిన ఎక్కడికక్కడ చెత్త చెదారం ఉండటం వలన దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వార్డులో పాశుధ్యం లోపం ఉందని,చిన్న చిన్న గుంతలను పూడ్చి,బ్లీచింగ్ పౌడర్ చల్లించి దోమల మందు కొట్టించి డెంగ్యూతో మలేరియా జ్వరాలతో ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వారు అన్నారు.లేకపోతే ప్రజలందరినీ ఐక్యం చేసి రాబోయే రోజుల్లో మున్సిపల్ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం,మమత,శీను,మహేందర్ ఉపేంద్ర,కుడికాల సువర్ణ,బిల్లా విజయ,సోమయ్య,కుమారి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ పై దృష్టి తో పారిశుధ్యాన్ని

# నిరంతరం మెరుగుపరచాలి

**నీటి నిలువలు ఉండకూడదు**

**డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయించాలి**

**అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**





**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలో నీటి నిలువలను తొలగించాలని పారిశుధ్యం మెరుగుపరచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ దేవరుప్పుల,స్టేషన్గన్పూర్ మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.ముందుగా దేవరుప్పల మండలంలోని కేజీబీవీ లో అమ్మ ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులు పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.గ్రామపంచాయతీలో శానిటేషన్ పనులను పరిశీలించారు.పారిశుధ్యం మెరుగుపరచాలని ఫీవర్ సర్వే చేపట్టాలని ఆదేశించారు.అలాగే స్టేషన్గన్పూర్ మండలం లో తెలంగాణ మోడల్ గర్ల్స్ స్కూల్ నిర్మాణ పనులు పరిశీలించిన అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి టాయిలెట్స్ నిర్మాణానికి ప్రతి పాదనలు అందజేయాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాము, తాసిల్దారు హుస్సేన్,ఎంపీడీవో లక్ష్మీనారాయణ,రోడ్లు భవనాల శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు బృందంపై

# కాంగ్రెస్ పార్టీ గూండాల దాడి అత్యంత హేయనీయం

**దాడికి పాల్పడిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

భారీ వర్షాలకు అతలాకుతలం అయిన ఖమ్మం వరద బాదితులకు సహాయక చర్యలు చేస్తున్న భారాస పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు తోడుగా,బాదితులకు అండగా ఉండడానికి వెళ్ళిన మాజీమంత్రివర్యులు హరీష్ రావు నేతృత్వంలోని పార్టీ ప్రజాప్రతినిధులబృందంపై కాంగ్రెస్ పార్టీ గూండాల దాడి అత్యంత హేయనీయం,దుర్మార్గం అని బారాస పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.ఆపత్కాలంలో ప్రజలకు సహాయంగా ఉండకుండా, బాదితులకు అండగా ఉండకుండా,సహాయం చేస్తున్న వారిపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.సహాయం చేస్తున్న వారిని అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.దాడికి పాల్పడిన వారిపై వెంటనేచట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేస్తున్నానన్నారు.ఇప్పటికైనా వరద బాధితులను వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.